క్లుప్తంగా

డీటీఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



ప్రమాణస్వీకారం చేస్తున్న సభ్యులు

నిజామాబాద్ అర్బన్: నగరంలోని ఎస్ఎస్ఆర్ కాలేజీలో డీటీఎఫ్ జిల్లా నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం బాలయ్య, ఉపాధ్యక్షులుగా పి దాస్, ఎం సునీత, ఆర్ పెంటన్న, ప్రధాన కార్యదర్శిగా ఓమాజీ, కార్యదర్శులుగా బి రాందాస్, పి అరుణ్ కుమార్, షేక్ మదర్, హెచ్ ఏక్నాథ్, రాష్ట్ర కౌన్సిలర్లుగా పి శంతన్, ఎస్ ఇందిర, పి విజయ్ కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా కె అప్పిరెడ్డి, సభ్యులుగా గంగనర్సయ్య, శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికల అధికారి శామ్యూల నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయించారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

సిరికొండ: జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు సిరికొండ సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థి జి సాయికిరణ్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య తెలిపారు. ఇండియా స్కూల్ గేమ్స్ బేస్ బాల్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీని ఛత్రసాల్ స్టేడియంలో ఈ నెల 22 నుంచి 26 వరకు నిర్వహించే 68వ స్కూల్ గేమ్స్ జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. పాఠశాలలో సోమవారం విద్యార్థి సాయికిరణ్‌ను ప్రిన్సిపాల్ అభినందించారు. ఉపాధ్యాయులు గంగారెడ్డి, విద్యార్థి తండ్రి బాలరాజ్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'ఓపెన్' పరీక్షలు

నిజామాబాద్ అర్బన్: జిల్లాలో ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. రెండోరోజైన సోమవారం ఎస్సెస్సీ పరీక్షకు 1559 మందికి గాను 1420 మంది హాజరుకాగా.. 139 మంది గైర్హాజరయ్యారు. అలాగే ఇంటర్ పరీక్షకు 1871 మందికిగాను 1720 మంది హాజరకాగా, 151 మంది గైర్హాజరయ్యారు.

ఆలయంలో అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న భక్తులు

సిరికొండ: మండలంలోని చిన్నవాల్గోట్‌లో ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దేవరశెట్టి ఉమారాణి, రాజేందర్, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


గణిత శాస్త్రవేత్తకు నివాళులు



నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో ప్రపంచ ప్రసిద్ధ గణిత, ఖగోళ శాస్త్రవేత్త శకుంతల దేవి 12వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి ప్రిన్సిపాల్ నర్సయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసుల పెట్రోలింగ్



ఖలీల్‌వాడి: నగరంలోని నాలుగో టౌన్ పీఎస్ పరిధిలో బోర్గాం, శ్రామిక్‌నగర్‌తో పాటు పలు ప్రాంతాల్లో పోలీసులు సోమవారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహించారు. మైనర్ డ్రైవింగ్, అనుమానస్పదంగా తిరుగుతున్న వాహనాలను తనిఖీలు చేసి వాహన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. దీంతోపాటు స్థానిక కాలనీవాసులతో పోలీసులు మాట్లాడారు. కాలనీల్లో అపరిచితులు ఎవరైనా తిరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అలా చేస్తే వాహన యజమానిని అరెస్టు చేస్తామని అన్నారు. తనిఖీల్లో సీఐలు శ్రీనివాసరాజు, శ్రీలత, ఎస్సై శ్రీకాంత్, పోలీసులు పాల్గొన్నారు.



విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షనే..

- ఉద్యోగులకు క్రమశిక్షణ తప్పనిసరి
- త్వరలో మున్సిపల్ కార్యాలయంలో ఫేస్‌రికగ్నిషన్ హాజరు
- బల్దియా అధికారుల ప్రత్యేక సమావేశంలో కమిషనర్ దిలీప్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ దిలీప్‌కుమార్

నిజామాబాద్ సిటీ: మున్సిపల్‌లో పనిచేసే ఏ ఒక్కరైనా ఇకపై విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే హెచ్చరికలు, మెమోలు ఉండవని డైరెక్ట్ సస్పెన్షన్ తప్పదని కమిషనర్ దిలీప్‌కుమార్ హెచ్చరించారు. సోమవారం నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో బల్దియాలో పనిచేసే అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్పొరేషన్‌లో పనిచేసే అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు సమయ పాలన పాటించాలని, ఉదయం 10.30 నిమిషాల లోపు తమ తమ సీట్లలో ఉండాలన్నారు. కార్యాలయం నుంచి బయటకు వెళ్లేవారు మూవ్‌మెంట్ రిజిష్టర్ మెయింటెనెన్స్ చేయాలన్నారు. ఇకపై మధ్యాహ్న భోజన విరామం 45 నిమిషాలు మాత్రమే ఉంటుందని, గంటల తరబడి కార్యాలయం బయటకు వెళ్లేందుకు అనుమతిలేదన్నారు. ప్రతి వారం ఒక్కో విభాగాన్ని రివ్యూ చేస్తానని తెలిపారు. ఇంత పెద్ద కార్పొరేషన్‌లో ఉద్యోగులకు క్రమశిక్షణ తప్పనిసరి అని అన్నారు.

ఉద్యోగుల హాజరు కోసం ఇకపై ఫేస్‌రికగ్నిషన్ విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. సిబ్బందితో పనులు చేయించుకోవాల్సిన బాధ్యత ఆయా విభాగాల అధిపతులదేనన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ జయకుమార్, ఏసీపీలు శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ ఈఈ మురళీమోహన్‌రెడ్డి, డీఈలు సుదర్శన్‌రెడ్డి, ముస్తాక్ అహ్మద్, ఏఈలు పావని, వాజిద్ హుస్సేన్, సూపరింటెండెంట్ ప్రకాశ్, రాకేశ్, పగడాల గోవర్ధన్‌గౌడ్, టీపీఆర్వో చిదుర రమేశ్ గుప్తా, మెప్మా సిబ్బంది, సీవోలు అశోక్, బర్త్ అండ్‌డెత్ సెక్షన్ ఇన్‌చార్జి దేవిదాస్, కంప్యూటర్ ఆపరేటర్లు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ ఫైళ్లు పెండింగ్‌లో పెట్టొద్దు



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ దిలీప్

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కమిషనర్ దిలీప్ కుమార్ సోమవారం చాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్ ఫైళ్లను వెంటవెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. బిల్డింగ్ అనుమతులు, ఆక్రమణలపై కూడా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో ఏసీపీలు శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డితోపాటు టీపీవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడికి న్యాయవాదుల వినతి



వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

ఖలీల్‌వాడి: జిల్లా కోర్టు అధికారిక అవసరాలరీత్యా పాత విద్యాశాఖ స్థలాన్ని కేటాయించే విధంగా సహకరించాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు నిజామాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. కోర్టుల సంఖ్య పెరగడం, కక్షిదారుల రాకపోకలు, మోటారు వాహనాలు పెరిగిపోవడంతో ప్రస్తుత కోర్టు ప్రాంగణం కిక్కిరిసిపోతోందని అన్నారు. స్పందించిన మహేశ్‌కుమార్‌గౌడ్ సీఎం మాట్లాడి కలెక్టర్‌కు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిని కలిసిన వారిలో అధ్యక్షుడు మామిల్ల సాయారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాణిక్ రాజు, న్యాయవాదులు రాజేందర్‌రెడ్డి, దిలీప్, జీవీ కృపాకర్ రెడ్డి, దయాకర్ గౌడ్, జీవీ రామకృష్ణ, వి భాస్కర్ తదితరులు ఉన్నారు.

సన్న బియ్యంతో పేదల్లో ఆనందం



పీసీసీ చీఫ్‌తో కోనేరు సాయికుమార్

నిజామాబాద్ సిటీ: రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్నబియ్యంతో పేద ప్రజలు సంతోషంగా ఉన్నారని గిరిజన హక్కుల పోరాట సాధన సమితి నాయకుడు కోనేరు సాయికుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రానికి వచ్చిన టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌ను ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సాయికుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో తీర్మాణం చేసేలా కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

సార్వత్రిక సమ్మె కరపత్రాల ఆవిష్కరణ

నిజామాబాద్ సిటీ: దేశవ్యాప్తంగా మే 20న నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతంచేయాలని సీఐటీయూ నాయకులు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. కార్మికుల హక్కుల సాధనకు సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్, ఐఎఫ్‌టీయూ, టీఆర్ఎస్‌కేవీ కార్మిక సంఘాలు సమ్మెలో పాల్గొంటున్నాయని తెలిపారు. సమ్మెను కార్మికులు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శంకర్ గౌడ్, ఇమామ్, అబ్దుల్, గంగాధర్, సరస్వతి పాల్గొన్నారు.

మేడే పోస్టర్ల..

నిజామాబాద్ సిటీ: మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధనకు ఉద్యమిద్దామని ఐఎఫ్‌టీయూ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మేడే పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దామన్నారు. అసంఘటిత, సంఘటిత రంగాల కార్మికుల హక్కులకు ఉద్యమించాలని వక్తలు పిలుపునిచ్చారు. పీఎఫ్ మెడికల్ ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజు, మల్లేశ్, మోహన్, పీరయ్య, సత్యనారాయణ, శంకర్, సుధాకర్ పాల్గొన్నారు.

హోన్నాజీపేట్‌లో వైద్య శిబిరం

ధర్పల్లి: మండలంలోని హోన్నాజీపేట్‌లో ఐసీటీసీ, వర్డ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు హెచ్ఐవీపై అవగాహన కల్పించి, వైద్య పరీక్షలు చేశారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని, ఎవరికైనా వ్యాధి నిర్ధారణ అయితే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని వర్డ్ సంస్థ కమ్యూనిటీ కోఆర్డినేటర్ మల్లేశ్ తెలిపారు. శిబిరంలో ల్యాబ్ టెక్నీషియన్ సాయికిరణ్, టీబీ సూపర్‌వైజర్ పద్మ, హెల్త్ సూపర్‌వైజర్లు భూలక్ష్మి, నిర్మల, ఏఎన్ఎం వనిత తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం



ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

నిజామాబాద్ సిటీ: ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని సీపీఎం నాయకులు మండిపడ్డారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ధర్నాచౌక్‌లో సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి రమేశ్ బాబు మాట్లాడుతూ.. గత దశాబ్దకాలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులైన పేదలకు ఇళ్లు ఇవ్వడం లేదన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించారని విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని, మహిళలకు నెలకు ఇస్తామన్నా రూ.2500 ఇవ్వడం లేదన్నారు. జిల్లాలో వీడీసీ ఆగడాలు పెరిగాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నూర్జహాన్, శంకర్‌గౌడ్, వెంకటేశ్, సుజాత, కొండగంగాధర్, నన్నేసాబ్, నాయక్‌వాడి శ్రీనివాస్, కటారి రాములు, సాయిలు, దినేశ్, రాజు, అనసూయమ్మ, నల్వాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.





రైతు మహోత్సవంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభిస్తున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీపీ సాయిచైతన్య, పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఉమ్మడి జిల్లా కలెక్టర్లు తదితరులు



నిజామాబాద్ మార్కెట్ యార్డు స్టాల్‌ను పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి



గిరిరాజ్ కళాశాలలో రైతు మహోత్సవ ముఖద్వారం

స్టాళ్లను ప్రారంభించిన మంత్రులు

జిల్లా కేంద్రంలోని జీజీ కళాశాల మైదానంలో సోమవారం రైతు మహోత్సవాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సీపీ సాయిచైతన్య ప్రారంభించారు.



స్టాల్‌ను పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలి

- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడులు
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి
- నియోజకవర్గంలోని సర్కార్ పాఠశాలలకు వంట పాత్రల పంపిణీ



మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి చేరాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని గూపన్‌పల్లి డివిజన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆయన రూరల్ నియోజకవర్గంలోని 983 ప్రభుత్వ పాఠశాలలకు వంటపాత్రలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడు లేనివిధంగా విద్యారంగానికి ప్రస్తుత బడ్జెట్‌లో రూ.1200 కోట్లను కేటయించిందన్నారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చిదిద్దుతుందన్నారు. ఉపాధ్యాయులందరూ రానున్న బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఎక్కువ శాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేవిధంగా చూడాలన్నారు. ఉపాధ్యాయులకు ప్రతి గ్రామంలో యువకులు, ప్రజలు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సహకరించాలన్నారు. డీఈవో అశోక్, ఎంఈవో సేవుల, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, నాయకులు మునిపెల్లి సాయిరెడ్డి, ఎల్లయ్య, లింగం, శ్రీనివాస్, సంజీవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూలీల సమస్యలను పరిష్కరించాలి



కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

నిజామాబాద్‌రూరల్: ఉపాధి హామీ కూలీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకటరాములు డిమాండ్ చేశారు. రూరల్ మండలంలోని మల్లారం గ్రామంలో ఉపాధి హామీ పనుల క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. కూలీలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులకు వివరించారు. ప్రభుత్వం కూలీల పని సమయం తగ్గించాలని వారికి తగు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వడదెబ్బ, ఇతర కారణాలతో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు, కార్యకర్తలు, కూలీలు ఉన్నారు.

రైతు మహోత్సవానికి తరలిన రైతులు



జిల్లా కేంద్రానికి తరలుతున్న సిరికొండ రైతులు

సిరికొండ: జిల్లా కేంద్రంలో నిర్వహించిన రైతు మహోత్సవానికి మండలం నుంచి అన్నదాతలు తరలివెళ్లారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంలో వారు వెళ్లారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాకారం రవి, డీసీసీ కార్యదర్శి ఎర్రన్న, సర్సారెడ్డి, చందర్‌నాయక్, రమేశ్, ప్రసాద్, సామేల్ తదితరులు ఉన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ ఏడీఈ ఆర్ చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ వినాయక్‌నగర్ సబ్‌స్టేషన్‌లో 11 కేవీ కొత్త లైన్ ఏర్పాటు కారణంగా 11 కేవీ ఆర్యనగర్-1, 2, వినాయక్‌నగర్-1 ఫీడర్‌లో ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అన్నారు. వీటి పరిధిలోని పద్మానగర్ రోడ్ నంబర్ వన్, హనుమాన్‌నగర్, యాదగిరి బాగ్, త్రిమూర్తి వెనక కాలనీ, కోటగల్లి, జెండాగల్లి, నకాశ్‌గల్లి, షాదుల్లా దర్గా, ఆర్యసమాజ్, సిర్నాపల్లి గడి, దోబీఘాట్, గోసంగి కాలనీ, శివాలయం ఏరియా, తెలంగాణ తల్లి విగ్రహం, భీమరాయ టెంపుల్, వంద ఫీట్ల రోడ్డు, ఆకుల పాపన్న, గణేశ్ కాలనీ, అశోక్ అపార్ట్‌మెంట్, సాయికృపనగర్, కాశీనగర్ పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఏడీఈ కోరారు.

నేడు విద్యార్థి కవి సమ్మేళనం

నిజామాబాద్ రూరల్: మండలంలోని సారంగపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థి కవి సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు హెచ్ఎం డాక్టర్ సల్ల సత్యనారాయణ, తెలుగు ఉపాధ్యాయుడు ఘనపురం దేవేందర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలలో సృజనాత్మక కార్యక్రమాల్లో భాగంగా 36 మంది విద్యార్థులతో ఈ విద్యార్థి కవి సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	97,400	వెండి(కిలో)	1,02,000
22 క్యారెట్స్	89,910		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్సుడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	50	80	దోసకాయ	25	50
దొండకాయ	25	50	ఆలుగడ్డ	25	50
బీర్నీసుకాయ	100	150	గోబిగడ్డ	10	20
కాకరకాయ	50	90	గోబిపువ్వు	25	50
వంకాయ	20	40	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	70	120
మెంతికూర	60	90	చామగడ్డ	50	75
కొత్తిమీర	30	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80	మామిడికాయ	20	40

-సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఓదెల-2(తెలుగు)-10.40, 1.30, 4.30, 7.20, 10.20
స్క్రీన్-2	గుడ్ బ్యాడ్ అగ్లీ(తెలుగు)-11.00, 10.40
	ఒక్కడు(తెలుగు)-1.40, 7.40
స్క్రీన్-3	అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి(తెలుగు)-11.00, 1.35, 4.30, 7.25, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి(తెలుగు)-10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-2	ఓదెల-2(తెలుగు)-10.00, 1.05, 4.10, 7.15, 10.20
స్క్రీన్-3	పాడింగ్టన్ (హిందీ)-11.05
	జాట్(హిందీ)-1.30
	సిన్నర్స్(ఇంగ్లీష్)-4.40, 7.40, 10.40
స్క్రీన్-4	డియర్ ఉమ(తెలుగు)-11.00
	ది చూసన్ లాస్ట్ సూపర్(ఇంగ్లీష్)-2.10
	జాక్(తెలుగు)-4.45- పాడింగ్టన్ (ఇంగ్లీష్)-7.40
	మధురం(తెలుగు)-10.05

లలితామహల్ కోర్ట్ (తెలుగు)

దేవి అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి (తెలుగు)

నటరాజ్ జాట్(హిందీ), విజయ్ మ్యాడ్ స్క్వేర్